**PRESS MONITOR**

Publication : Vartha
Edition : Hyderabad
Date : September 22, 2016

---

***Headline:*** *Moonbow purifiers from Hindustan Sanitary ware*

# హిందూస్థాన్ శానిటరీవేర్ నుంచి మూన్‌బౌ నీటిశుద్ధి యంత్రాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 21:** దేశంలో అగ్రగామి శానిటరీ వేర్‌కంపెనీ హెచ్ఎస్ఐఎల్ కొత్తశ్రేణి వాటర్ ప్యూరిఫయర్లను మార్కెట్‌కు తెచ్చింది. మూన్‌బౌ పేరిట ఈ కొత్త నీటిశుద్ధియంత్రాలకు భారత్‌లో మంచి డిమాండ్‌ఉంటుందని ప్రకటించింది. ఒషేనస్‌ప్రీమియం, ఒషేనస్ ఆకేలోస్‌ప్రీమియం, ఆకేలస్, ఎజిల్ ధరలు రూ.12990నుంచి రూ.26,990వరకూ ఉన్నాయి. కంపెనీ ప్రెసిడెంట్ రాకేష్ కౌల్ మాట్లాడు తూ మార్కెట్‌లో ఈ కొత్త యంత్రాలకు అత్యధిక వృద్ధిరేటు ఉంటుందని అంచనా. గడచిన ఆగస్టునెలలో విడుదలచేసిన నీటిప్యూరిఫయర్లు నాలుగువేల రిటైల్ ఔట్‌లెట్లలో ఉన్నాయనిఅన్నారు. ఇ-కామర్స్, మోడ రన్ ట్రేడ్ తదితర ఆఫ్‌లైన్ స్టోర్లలో కూడా విక్రయాలు జరుపుతున్నట్లు వివరించింది. నీటిశుద్ధియంత్రాల మార్కెట్‌లో 20శాతం వృద్ధిని నమోదుచేస్తున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా తమ విస్తృత నెట్‌వర్క్ తో కొత్త మూన్‌బౌయంత్రాలు మరింతమార్కెట్ వాటా సాధిస్తామన్నారు. తాజాగా మెట్రోనగరాలతో పాటు ఒకమోస్తరు నగరాలు, రెండు,మూడోశ్రేణి నగరాల్లో కూడా విక్రయాలు నిర్వహిస్తామని రాకేష్‌కౌల్ వివరించారు. ఆర్ఓ ఆధారిత టెక్నాలజీనమూనాలను ఆవిష్కరించామని, ఈ ఆర్థిక సంవత్సరం ముగిం పు దశలో యువి గ్రావిటీ ఆధారిత నీటిశుద్ధి యంత్రాలను మార్కెట్‌కు తెస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆర్ఓ ఆధారిత నీటిశుద్ధి యంత్రాలు అత్యాధునిక హెక్సా ప్యూర్ టెక్నాలజీ వినియోగిస్తున్నట్లు తెలిపారు. అత్యంత స్వచ్ఛమైన సురక్షితమైన ఆరోగ్యకరమైన తాగునీటికిభరోసా అందించడంతో మంచి డిజైన్లతో వస్తున్నట్లు తెలిపారు. గతఏడాది హిందూస్థాన్ శానిటరీ వేర్ మూన్‌బౌ వాయుశుద్ధియంత్రాలు, హింద్ వేర్ అట్లాంటిక్ వాటర్ హీటర్లను విడుదల చేసామని మార్కెట్‌లో పటిష్టంగా ఉన్నట్లు వివరించారు.

